క్లుప్తంగా

మంచుకొండ వైద్యాధికారిగా సంధ్యారాణి

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిగా డాక్టర్ సంధ్యారాణి బాధ్యతలు చేపట్టారు. ఇల్లెందు నుంచి బదిలీపై మంచుకొండ వైద్యాధికారిగా ఇటీవల ఆరోగ్యశాఖ నుంచి బదిలీ కావడంతో బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పని చేసిన డాక్టర్ స్రవంతిని హైదరాబాద్‌కు బదిలీ అయిన విషయం తెలిసిందే.

వైద్యుడికి సన్మానం



గిరిసింహారావును సన్మానిస్తున్న సజ్జనార్

ఖమ్మం మామిళ్లగూడెం: ఇటీవల ఆర్టీసీ రీజియన్‌లోని ఆరు డిపోల్లో గ్రాండ్ హెల్త్ చాలెంజ్‌లో పర్యవేక్షించిన ఆర్టీసీ వైద్యుడు ఏవీ గిరిసింహారావుకు సత్కారం లభించింది. మంగళవారం హైదరాబాద్ తార్నాక ఆస్పత్రిలో ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఘనంగా సత్కరించారు.

పాఠశాలకు వితరణ

కూసుమంచి: పాలేరులోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ పుస్తకాలు, ఆట వస్తువుల నిమిత్తం ఎస్ఎస్‌జీకే గ్రానైట్ యజమాని కర్ణ వెంకటరెడ్డి రూ.25వేలను వితరణగా అందించారు. ఇట్టి నగదును మంగళవారం గ్రానైట్ బాధ్యులు ఇమ్రాన్, శ్రీనివాస్ హెచ్ఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ జిలానీ, ఎడవెల్లి రాంరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు పిండిప్రోలులో టీఎల్ఎం మేళా

తిరుమలాయపాలెం: మండలంలోని పిండిప్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి టీఎల్ఎం మేళాను నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి బీవీ రామాచారి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యాయులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నియామకం

కూసుమంచి/ఖమ్మంరూరల్: వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల పాలేరు నియోజకవర్గానికి సంబంధించి వ్యక్తిగత సహాయకుడిగా నంద్యాల రవీందర్‌రెడ్డిని నియమించారు. పాలేరు అసెంబ్లీ నియోజకవర్గంలోని పార్టీ కార్యక్రమాల అమలుతో పాటు, ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు ఆయన్ను నియమించినట్లు మంగళవారం నియామక ప్రకటన విడుదల చేశారు. నేటి నుంచి 94405 97766 నంబర్‌తో ఆయన అందుబాటులో ఉంటారన్నారు.

వైఎస్సార్‌టీపీ మండల మహిళా అధ్యక్షురాలిగా లక్ష్మి..

తిరుమలాయపాలెం: వైఎస్సార్‌టీపీ మండల అధ్యక్షురాలిగా తిరుమలాయపాలెం గ్రామానికి చెందిన వద్దిరాజు లక్ష్మిని ఎంపిక చేస్తూ పార్టీ అధ్యక్షుడు లక్కినేని సుధీర్‌బాబు మంగళవారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ.. మహిళల సమస్యలపై పోరాడుతూ పార్టీని బలోపేతం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు చల్లా ప్రతిభారెడ్డి, జిల్లా నాయకులు ఆలస్యం రవి, రావుల జగన్నాథరెడ్డి, కొత్త బాలాజీరావు, అయిలూరి సత్యనారాయణరెడ్డి, వాలూరి సత్యనారాయణ, అన్నబత్తుల కృష్ణ, ఆలేటి రాములు, వీరాంజనేయులు, పట్టాబి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	అవతార్-2
వినోద	ఖుషి
సాయిరాం	అవతార్-2
ఆదిత్య	18 పేజెస్
శ్రీనివాస	ధమాకా
సుందర్	నువ్వే నా ప్రాణం

- ఖమ్మంవ్యవసాయం

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	14	బచ్చలికూర	2
వంకాయ	36		10
బెండకాయ	46	పాలకూర	3
పచ్చిమిర్చి	36		20
కాకర	30	చుక్కకూర	2
బోడ కాకర	80		20
బీర	40	తోటకూర	2
దొండ	46		10
పొట్లకాయ	30	గోంగూర	2
చిక్కుడు	50		10
గోరుచిక్కుడు	46	మెంతికూర	5
క్యాబేజీ	14		20
క్యాలీఫ్లవర్	20	కొత్తిమీర	1
ఆలుగడ్డ	30		20
చామగడ్డ	56	పుదీన	1
క్యారెట్	26		15
క్యాప్సికం	44	-ఖమ్మం వ్యవసాయం	

రోడ్డెక్కిన 'పైనంపల్లి'..!

రహదారి నిర్మాణ పనుల ఇళ్ల తొలగింపులో వివక్ష..

- యాజమానులు లేకుండానే ఇళ్ల కూల్చివేత
- కొలతల్లో తేడాలు, నగదు చెల్లింపులో వ్యత్యాసాలు ఉన్నాయంటూ ఆరోపణ
- బాధితుల నిరసన.. అధికారుల పరిశీలన



పైనంపల్లిలో కూల్చివేసిన ఇంటిని పరిశీలిస్తున్న తహసీల్దార్, ప్రజాప్రతినిధులు

జాతీయ రహదారి నిర్మాణాలు ప్రారంభం నుంచి వివాదాస్పదంగానే కొనసాగుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ లేమి కారణంగా.. సంస్థ ప్రతినిధులు ఇష్టానుసారంగా ఇళ్లను తొలగిస్తుండటంతో బాధితులు రోడ్డెక్కుతున్నారు. తాజాగా ఇంటి యాజమానులు లేకుండా మార్కింగ్ కంటే ఎక్కువగా ఇళ్లు పడగొట్టటంతో బాధితులు నిరసనకు దిగారు. విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు, అధికారులు సందర్శించారు. న్యాయం చేయకుంటే కలెక్టర్ కార్యాలయం ముట్టడి చేస్తామని బాధితులు హెచ్చరిస్తున్నారు.

నేలకొండపల్లి: కోదాడ-కురవి జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి వద్ద నిత్యం వివాదాలు జరుగుతున్నాయి. తొలుత కొలతల్లో తేడాలు చూపిస్తున్నారని, ఆ తర్వాత డబ్బులు చెల్లింపుల్లో వ్యత్యాసాలు చూపిస్తున్నారని పలుమార్లు పనులను అడ్డుకున్నారు. తాజాగా మార్కింగ్ కంటే ఎక్కువగా ఇళ్లను పడగొడుతున్నారని మంగళవారం బాధితులు నిరసన వ్యక్తం చేశారు.

తీరని అన్యాయం..

జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా నేలకొండపల్లి మండలంలోని పైనంపల్లి-తిరుమలాపురం గ్రామాల మధ్య ఏర్పాటు చేయనున్న టోల్‌గేట్‌కు అవసరమైన భూములు కూడా వివాదంగా మారుతున్నాయి. తొలుత రహదారికి అటు వైపు 200 అడుగులు, ఇటు వైపు 200 అడుగులు తీయాల్సి ఉంది. కానీ స్థలం సరిపోవటం లేదని అదనంగా మరో 125 అడుగులు అదనంగా రైతుల నుంచి తీసుకున్నారు. కానీ, ఈ భూములకు ధర విషయంలో రైతులకు తీరని అన్యాయం జరిగిందని పలువురు రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం ఉన్న ధరలకు అనుగుణంగా ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో టోల్‌గేట్ వద్ద పనులు నిలిపివేస్తామని రైతులు హెచ్చరిస్తున్నారు.

అధికారుల పరిశీలన..

పైనంపల్లిలో అదనంగా ఇళ్లను తొలిగించటం, మరికొంత మంది ఇళ్ల వద్ద తక్కువగా తీయటం వంటి సమస్యలతో బాధితులు నిరసన క్రమంలో, ఫిర్యాదుల నేపథ్యంలో తహసీల్దార్ దారా ప్రసాద్, కంపెనీ ప్రతినిధి ఆర్‌పీ సింగ్ సందర్శించారు. బాధితులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యను జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్తామని భరోసా ఇచ్చారు. బాధితులకు సంఘీభావంగా డీసీఎంఎస్ డైరెక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, చెరుకు అభివృద్ధి మండలి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాద్, సర్పంచ్ కొంద్రు విజయ, ఎంపీటీసీ ఉసిరికాయల లక్ష్మయ్య, మారగాని వీరబాబు తదితరులు ఉన్నారు.

ఓ చోట తక్కువ.. మరోచోట ఎక్కువ..

రహదారికి ఇరువైపులా 30 అడుగులు దూరం తీయాల్సి ఉండగా.. పలు చోట్ల 27 లేదా 28 అడుగులు మాత్రమే తీస్తున్నారని పలువురు ఆరోపించారు. మరికొంత మంది ఇళ్ల వద్ద సంస్థ ప్రతినిధులు వివక్ష చూపుతున్నారని అధికారులకు ఫిర్యాదు చేశారు. 30 అడుగులకు మించి అదనంగా తీసుకుంటున్నారని బాధితులు మండిపడుతున్నారు. రెండు పక్కలా సమానంగా తీయాల్సిన సిబ్బంది ఇష్టానుసారంగా తీస్తుండటంతో బాధితులు పనులను అడ్డగిస్తున్నారు. తాజాగా మాజీ సర్పంచ్ కొనేరు వెంకటకృష్ణయ్య నివాసంలో 30 అడుగులకు మించి అది కూడా ఆయన ఇంట్లోలేని సమయంలో అదనంగా ఇంటిని పడగొట్టటంతో పాటు ఫర్నీచర్‌ను ధ్వంసం చేశారు. ఇలా ఒక్కరి ఇంటినే కాకుండా మరికొంత మంది ఇళ్లను ఇలా తొలగించటం పట్ల మండిపడుతున్నారు. సంస్థ ప్రతినిధులకు ఎందుకు వింత వివక్ష.. ఒకరికి ఒకలా, మరోకరికి మరోలా చేయటంతో గ్రామంలో వివాదాలు జరుగుతున్నాయి.

మార్కింగ్ దాటుతున్నారు..



అధికారులు ఇచ్చిన మార్కింగ్ కాకుండా అదనంగా ఇళ్లను తొలిగించటం సరికాదు. పనులు చేసే సమయంలో సంబంధిత అధికారులు దగ్గర్లో ఉండి చేయించాల్సిన అవసరం ఉంది. ఇంట్లో లేని సమయంలో ఏకంగా ఇంటిని కూల్చివేయటం పద్ధతి కాదు. అధికారులు విచారించి చర్యలు తీసుకోవాలి.

- నాగుబండి శ్రీనివాసరావు, డీసీఎంఎస్ డైరెక్టర్, చైర్మన్, పైనంపల్లి

వివాదం లేకుండా చూడాలి..



జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో వివాదాలు లేకుండా పనులు చేయాలి. అదనంగా ఇళ్లను తొలిగించటంపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవటం లేదు. నేషనల్ హైవే అధికారులు పర్యవేక్షణలోనే ఇళ్లకు ఇచ్చిన మార్కింగ్ ప్రకారమే తొలిగించాలి.

- కొంద్రు విజయలక్ష్మి, సర్పంచ్, పైనంపల్లి

కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం..



జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పైనంపల్లి ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం. ఏ ఒక్కరికీ ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలి. అదే విధంగా టోల్‌గేట్ వద్ద ముందస్తుగానే భూముల ధర విషయాన్ని ప్రకటించాలి.

- ఉసిరికాయల లక్ష్మయ్య, ఎంపీటీసీ, పైనంపల్లి

జెడ్పీచైర్మన్‌కు వినతి



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: గ్రామ పంచాయతీల్లో పని చేస్తున్న మల్టీపర్పస్ కార్మికులకు వేతనాలు పెంచేలా చూడాలని కోరుతూ ఐఎఫ్‌టీయూ అనుబంధ తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్‌కు విన్నవించారు. మంగళవారం నగరంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందించారు. అనంతరం నాయకులు అమర్లపూడి అప్పారావు, పగడికత్తుల రాందాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం 30శాతం పీఆర్‌సీని అమలు చేయాలని, పంచాయతీల్లో కొనసాగుతున్న వర్కర్లను పర్మినెంట్ చేయాలని, తదితర సమస్యలను విన్నవించారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ, వెంకటేశ్వరరావు, రాజ్‌కుమార్, సైదులు, గోపి, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

'ప్రియదర్శిని'లో గేట్‌పై అవగాహన..

ఖమ్మంరూరల్: మండలంలోని పెదతండాలో గల ప్రియదర్శిని మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బీటెక్ విద్యార్థినులకు గేట్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ నవీన్‌బాబు మాట్లాడుతూ.. గేట్‌లో స్కోర్ ఆధారంగా ఐఐటీ, ఎన్ఐటీ, ట్రిపుల్‌ఐటీ వంటి యూనివర్శిటీ అనుబంధ కళాశాలల్లో ఉన్నత విద్యతో పాటు, ప్రభుత్వరంగ సంస్థల్లో కొలువులకు సైతం పోటీ పడొచ్చని సూచించారు. ఇటువంటి అవగాహన సదస్సులు కల్పించడంతోనే విద్యార్థుల్లోని భయం పోతోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ బి.గోపాల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ ర్యాలీ, రాస్తారోకో

ఖమ్మంఅర్బన్: హిందూ దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేసిన నరేష్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేస్తూ మంగళవారం 7వ డివిజన్ టేకులపల్లిలో అయ్యప్ప భక్త మండలికమిటీ, టేకులపల్లి ఆంజనేయస్వామి భక్తబృందం తదితరులు ఆధ్వర్యంలో ఫ్లెక్సీలు, ప్లకార్డులతో ర్యాలీ తీశారు. అనంతరం టేకులపల్లి వంతెన వద్ద రాస్తారోకో నిర్వహించారు. పలువురు మాట్లాడుతూ.. నరేష్ వ్యాఖ్యలు హిందువుల మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయన్నారు. కార్పొరేటర్ దొంగల సత్యనారాయణ, దురిశెట్టి వెంకటేశ్వర్లు, చిలకల వెంకటేశ్వర్లు, బాజిన్ని తిరుపతిరావు, వాకదాని రామకృష్ణ, బాలక్రిష్ణ, మణిదీప్ తదితరులు పాల్గొన్నారు.



రాస్తారోకో చేస్తున్న కార్పొరేటర్ సత్యనారాయణ, తదితరులు

రైతు ర్యాలీని జయప్రదం చేయండి

ఖమ్మంమయూరిసెంటర్: మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం సంయుక్త కిసాన్ మోర్చాకి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఈ నెల 26న రైతు సంఘాలు వ్యవసాయ కూలీ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగే రైతు మహా ర్యాలీను జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సుందరయ్య భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యమంలో చనిపోయిన వారి కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించటం, రైతులపై పెట్టిన తప్పుడు కేసులు ఎత్తివేయటం, విద్యుత్ సవరణ బిల్లు పార్లమెంట్ నుంచి ఉపసంహరించుకోవడం, గిట్టుబాటు ధరలకు చట్టబద్ధత కల్పించడం, రాతపూర్వకంగా ప్రభుత్వం హామీ ఇచ్చి అమలు చేయడం లేదని అన్నారు. ఈ సమావేశంలో నాయకులు రమేష్, నాగేశ్వరరావు, భాస్కరరావు, రాంబాబు, ప్రసాద్, చలపతిరావు, ఎస్‌కె మీరా, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పోతినేని సుదర్శన్‌రావు

ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యం



మాట్లాడుతున్న ఎంపీపీ బెల్లం ఉమ

ఖమ్మంరూరల్: తెలంగాణ ప్రభుత్వం ప్రాథమిక విద్యకు అధిక ప్రాధాన్యం ఇస్తోందని, అందులో భాగంగానే మన ఊరు మన బడి, గురుకుల పాఠశాలల స్థాపించిందని ఎంపీపీ బెల్లం ఉమ తెలిపారు. మంగళవారం మండల వనరుల కేంద్రంలో నిర్వహించిన టీఎల్ఎం మేళాను ఆమె ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు విద్యాబోధన సులువుగా అర్థమయ్యేలా ఇలాంటి టీచింగ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం స్టాళ్లను పరిశీలించి ఉపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ టి.సుమ, నోడల్ అధికారి వీరాస్వామి, ఎంపీఓ శ్రీనివాస్, ఎంపీడీఓ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని అధికారులకు వినతి



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న కార్మికులు

తిరుమలాయపాలెం: మిషన్ భగీరథ పథకం కింద పనిచేస్తున్న కార్మికులకు వెంటనే వేతనాలు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ కార్మికులు మంగళవారం మండల తహసీల్దార్ పుల్లయ్య, ఎంపీడీఓ జయరాంలకు వినతి పత్రాలు అందజేశారు. నాలుగు నెలలుగా వేతనాలు ఇవ్వడం లేదని, కట్ చేసిన పీఎఫ్, బోనస్ చెల్లించడం లేదని విన్నవించారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సంఘం నాయకులు గొర్రెపాటి రవీందర్, భరత్ కుమార్, సైదామీర్, ఉపేంద్రయ్య, మదార్, శ్రీను, వెంకటేశ్వర్లు, మల్లికార్జున్, అనిల్ పాల్గొన్నారు.

ధీరవనిత సావిత్రీబాయి పూలే

స్త్రీ విద్యకై విశేష కృషి చేసిన సమాజాన్ని మార్చిన ధీరవనిత, తొలితరం మహిళా ఉద్యమకారిణి సావిత్రీబాయి పూలే అని పలువురు వక్తలు అన్నారు. సావిత్రీబాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలతో పాటు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే విగ్రహాలు, చిత్రపటాలకు అధికారులు, ఉపాధ్యాయులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె సేవలను కొనియాడారు. విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. విద్యార్థులు పూలే వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్



ఖమ్మంమయూరిసెంటర్: డీఆర్‌డీఏలో నివాళులర్పిస్తున్న డీఆర్‌డీఓ ఎం.విద్యాచందన, అడిషనల్ డీఆర్‌డీఓ శిరీష, అధికారులు



ఖమ్మంరూరల్: మంగళగూడెం ఉన్నత పాఠశాలలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఖమ్మం మామిళ్లగూడెం: జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..



ఖమ్మం మామిళ్లగూడెం: పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీఎస్పీ నాయకులు



కామేపల్లి(కారేపల్లి): పండితాపురంలో పూలమాల వేస్తున్న డీసీసీబీ డైరెక్టర్ మల్లిబాబుయాదవ్



ఖమ్మం సహకారనగర్: త్రివేణి పాఠశాలలో నివాళులర్పిస్తున్న యాజమాన్యం



కూసుమంచి: కస్తూర్బాలో నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



ఖమ్మం సహకారగనర్: మాట్లాడుతున్న హార్వెస్ట్ పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి



పూలే చిత్రపటానికి పూలమాల వేస్తున్న ఎస్‌బీఐటీ కళాశాల చైర్మన్ కృష్ణ, కరస్పాండెంట్ జి.ధాత్రి



నేలకొండపల్లి: బైరవునిపల్లిలో జెడ్పీ వైస్ చైర్‌పర్సన్ ధనలక్ష్మిని సన్మానిస్తున్న టీచర్లు



ఖమ్మం మామిళ్లగూడెం: యూనిట్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో..



ఖమ్మంఅర్బన్: బహుజన పొలిటికల్ సెంటర్ ఆధ్వర్యంలో నివాళి..



తిరుమలాయపాలెం: కేజీబీవీలో బహుమతులు అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

మండల స్థాయి 'సోషల్' టాలెంట్ టెస్ట్

కూసుమంచి/కామేపల్లి (కారేపల్లి): తెలంగాణ సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో మంగళవారం ఆయా మండలాల హైస్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు మండలస్థాయి సోషల్ టాలెంట్ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షకు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. కూసుమంచి హైస్కూల్‌లో నిర్వహించిన పోటీల్లో తెలుగు మీడియం నుంచి రఫీ (చేగొమ్మ ఉన్నత పాఠశాల) ప్రథమ స్థానం, జయపద్మిని (నాయకన్‌గూడెం ఉన్నత పాఠశాల) ద్వితీయ స్థానంలో నిలిచారు. ఇంగ్లీష్ మీడియంలో లోకేష్ (మల్లేపల్లి ఉన్నత పాఠశాల) ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో నవ్య (కూసుమంచి ఉన్నత పాఠశాల) నిలువగా ప్రైవేట్ పాఠశాలల నుంచి శరత్, అఖిల (ప్రగతి విద్యాలయం) ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. ఈమేరకు ఎంఈఓ బీవీ రామాచారి, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. అదేవిధంగా కామేపల్లి హైస్కూల్‌లో నిర్వహించిన టాలెంట్ టెస్టును గ్రామ సర్పంచ్ ఎ.రామదాసు ప్రారంభించగా.. ప్రతిభ చూపిన విద్యార్థులు జి.కీర్తిప్రియా, కె.విష్ణుప్రియా, డి.శృతి, ఎస్‌కె.అతొసలామ్‌లకు బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ తిరుపయ్య, హెచ్ఎం ఎం. ఉమాశంకర్, ఉపాధ్యాయులు కృష్ణానాయక్, బి.టంకు, రమేష్, ధర్మానాయక్, మంజుల, శిరోమణి, కమల్, పుష్పలత, ఈర్యా తదితరులు పాల్గొన్నారు.

'విన్‌ఫీల్డ్' విద్యార్థిని ప్రతిభ..

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ స్టేట్ సోషల్ స్టడీస్ ఆధ్వర్యంలో నగరంలోని రోటరీనగర్ పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలో తమ విద్యార్థిని మన్నె యస్మిత ప్రథమ బహుమతి సాధించినట్లు విన్‌ఫీల్డ్ పాఠశాల డైరెక్టర్లు గద్దె పుల్లారావు, పోలవరపు శ్రీకాంత్, మన్నె కిషోర్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో యస్మితను అభినందించారు. ఈ నెల 7వ తేదీన నగరంలోని రిక్కాబజార్ పాఠశాలలో జరిగే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.



విద్యార్థిని అభినందిస్తున్న దృశ్యం